
తైపురంలో స్థానిక నాయకులతో కలిసి పల్లె నిద్రలో పాల్గొన్న విప్ ధర్మశ్రీ


సంక్షేమం, ప్రగతి బోర్డులను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సుర్ల రాజేశ్వరి


మారేపల్లిలో సంక్షేమ, అభివృద్ధిని వివరించి కరపత్రాలను అందిస్తున్న ఈర్లె అనురాధ


శిరిజాంలో ఇంటింటి ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు


మాడుగులలో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న రాజారాం, రామధర్మజ తదితరులు

క్లుప్తంగా

ఆస్పత్రి అత్యవసరాలకు హెచ్‌డీఎఫ్ నిధులు

మాడుగుల రూరల్: కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర పనులకు హెచ్‌డీఎఫ్ నిధులు వినియోగించాలని స్థానిక ఎంపీపీ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమవరపు రామధర్మజ తీర్మానించారు. బుధవారం కింతలి పీహెచ్‌సీలో జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్, తాగునీరు, కంప్యూటర్ నెట్ సమస్యలపై ప్రధాన వైద్యాధికారి కె.ఎం.నాయుడు విన్నవించారు. స్థానిక ఎంపీడీవో మీనాకుమారి, తహసీల్దార్ పీవీ రత్నం, పీహెచ్‌సీ వైద్యాధికారి నాగదివ్య, సర్పంచ్‌లు మైచర్ల భవాని, కె.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

‘వై ఏపీ నీడ్స్ జగన్’ నేడు

దేవరాపల్లి/చీడికాడ: మండల కేంద్రాల్లో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, దేవరాపల్లి, చీడికాడ మండల అధ్యక్షులు బూరెబాబూరావు, గొల్లవిల్లి రాజుబాబు తెలిపారు. దేవరాపల్లిలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, చీడికాడలో ఎంపీపీ జయమ్మ, జెడ్పీటీసీ శారదలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాల్సిందిగా కోరారు.

పాడి రైతులకు ఆరోగ్య సంరక్షణ కార్డులు


పశు వైద్యశాఖ ఏడీ చిట్టినాయుడు

మాడుగుల: రైతు భరోసా కేంద్రా(ఆర్బీకే)ల వద్ద పశువులకు, గొర్రెలు, మేకల పెంపకందార్లకు ఆరోగ్య సంరక్షణ కార్డులు అందిస్తున్నామని ఏడీ వి.చిట్టినాయుడు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే మాడుగుల, కేజే పురం, ఎం.కోడూరు, శంకరం గ్రామాల్లో కొంత మంది రైతులకు ఆరోగ్య సురక్ష కార్డులు అందించామన్నారు. వచ్చే నెల 31 వరకు ఆరోగ్య సంరక్షణ కార్డుల పంపిణీ కొనసాగుతుందన్నారు. రైతులు దగ్గర్లోని ఆర్బీకేలో పశు వైద్య సహాయకులను కలిసి, కార్డులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో రక్తహీనత నివారణకు చర్యలు


మాట్లాడుతున్న ఎంఈవో తాడి అమృత్‌కుమార్

నాతవరం: విద్యార్థుల్లో రక్తహీనతను గుర్తించి, అధిగమించేందుకు అధికారులు సమన్వయంగా పనిచేయాలని ఎంఈవో తాడి అమృత్‌కుమార్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం విద్య, ఐసీడీఎస్, వైద్య శాఖల సంయుక్త సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రక్తహీనతతో బాధపడుగున్న విద్యార్థుల్ని గుర్తించి, ఆ లోపాలను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులు, అధికారులు దృష్టిసారించాలన్నారు. అయా విద్యార్థులకు మందుల వినియోగం, పౌష్టికాహారంపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు, వైద్యాధికారులు ప్రసన్న, పద్మప్రియ, ఐసీడీఎస్ గొలుగొండ ప్రాజెక్టు అధికారి శ్రీగౌరి, ఎంఈవో-2 కామిరెడ్డి వరహాలబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ



ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న గోవిందరావు

కె.కోటపాడు : వ్యాధి సోకే పరిస్థితులపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చని చైల్డ్ ఫండ్ లింక్ వర్కర్స్ స్కీమ్ జిల్లా రిసోర్స్ పర్సన్ ఎస్.గోవిందరావు తెలిపారు. మండలంలోని గుల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం వద్ద బుధవారం ఎయిడ్స్ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకస్మిక బరువు తగ్గడం, నిస్సత్తువలాంటి లక్షణాలున్న వారు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా నిర్వహించే హెచ్‌ఐవీ నిర్ధారిత పరీక్షను చేయించుకోవాలని సూచించారు. చేతుల కలపడం, వ్యాధి గల వారితో మాట్లాడడం వలన ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకే పరిస్థితి ఉండదన్నారు. వ్యాధిగ్రస్తుల నుంచి రక్తమార్పిడి, సిరంజీల వాడకం, లైంగిక కార్యకలాపాల వల్ల వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. హెల్త్ అసిస్టెంట్ డీఎస్ఎన్ రాజు, ఎంఎల్‌హెచ్‌పీ పావని, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం

చోడవరం: ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా చోడవరం పట్టణం సచివాలయం -4 పరిధి అన్నవరంలో పల్లె నిద్ర చేశారు. ప్రభుత్వ విప్ ధర్మశ్రీ బుధవారం రాత్రి వెంకయ్యగారిపేట, అన్నవరం, అంబేడ్కర్‌కాలనీ, రెల్లివీధి ప్రాంతాల్లో పర్యటించారు. గ్రామ సమస్యలు, తమ ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు సంక్షేమ కార్యక్రమాల, డిస్‌ప్లే బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్థానికుల ఇంట్లో భోజనం తర్వాత, అక్కడే రాత్రి బస చేశారు. ఆయనతో పాటు డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, సర్పంచ్ బండి నూకాలమ్మశ్రీను, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడు పుల్లేటి వెంకటేష్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు యర్రా దేవి తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం సచివాలయ వ్యవస్థతో గ్రామాలకు ప్రభుత్వ సేవల్ని చేరువ చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారాంలు కోరారు. బుధవారం మాడుగుల సచివాలయం -1 పరిధిలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మాడుగుల-1 సచివాలయం పరిధిలో సుమారు రూ.50 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ముందుగా సంక్షేమ లబ్ధిపై రూపొందించిన ఫ్లెక్సీని ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీటీసీలు పాలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఉన్నీషా, ఉపసర్పంచ్ దేవరాపల్లి శ్రీనివాసరావు, మాడుగుల, ఎం.కోడూరు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిలు పెరుమళ్ల వెంకటరావు, గొల్లవిల్లి రాజేష్, ఎంపీడీవో మీనాకుమారి, నాయకులు సయ్యపురెడ్డి సత్తిబాబు, ఎడ్ల హేమంత్‌కుమార్, సమ్మంగి జగన్, కుక్కర మోదకొండ తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుంటే అన్ని వర్గాలకూ మరింతగా మేలు జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ తెలిపారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పల్లె నిద్ర అనంతరం బుధవారం కె.జె.పురం సచివాలయం-2 పరిధిలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, సర్పంచ్ జామి రమణబాబు, మండల ఉపాధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిలు కాళ్ల రాము, గొల్లవిల్లి రాజేష్, బొద్దాపు భాస్కరరావు, మాజీ సర్పంచ్ పెంటకోట అప్పారావు, సర్పంచ్‌లు అల్లాడ నాగేశ్వరరావు, కర్రి గణేశ్, మోద గుప్తేశ్వరి, సందారపు మంగమ్మ, ఎంపీటీసీ సభ్యుడు చదల కృష్ణందొర, నాయకులు మళ్ల కన్నబాబు, భీశెట్టి జగ్గప్పారావు, యల్లపు శ్రీను, కోన అప్పలనాయుడు, వలంటీర్లు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.


కె.జె.పురంలో సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాజారామ్

నర్సీపట్నం: మున్సిపాలిటీ పరిధి 15వ వార్డు పెద బొడ్డేపల్లిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజలకు మరింత మేలు జరగాలంటే జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకోవాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ రామకృష్ణ, కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, టౌన్ అధ్యక్షుడు ఏక శివ పాల్గొన్నారు.

➡ మండలంలోని గబ్బాడ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి పాల్గొన్నారు. సచివాలయం పరిధిలో నాలుగున్నరేళ్లలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాకిరెడ్డి తాతమ్మ, ఎంపీడీవో జయమాధవి, మండల అధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, జేసీఎస్ మండల కన్వీనర్ చినబాబు పాల్గొన్నారు.

రోలుగుంట : సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న దమ్మున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని శరభవరం గ్రామంలో బుధవారం వైస్ ఎంపీపీ దోసపత్ని వరలక్ష్మి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..., మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు గొర్లె వెంకటరామన్, పార్టీ నాయకులు పోతల లక్ష్మీ శ్రీనివాస్, దోసపత్ని రాజు, పడాలమ్మతో కలసి సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల గణాంకాలతో ఏర్పాటు చేసిన డిస్‌ప్లేను ధర్మశ్రీ ఆవిష్కరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు నినదించారు. ఆ తర్వాత గ్రామ ప్రధాన కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పల్లె నిద్రలో పాల్గొన్నారు. వడ్డిప సర్పంచ్ కర్రి రాము, రోలుగుంట పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ శానాపతి సత్యనారాయణ, పంచాడ చినరాయుడు, నానాజీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


శరభవరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న విప్ కరణం ధర్మశ్రీ

కె.కోటపాడు: ప్రజలకు అనునిత్యం మంచి చేస్తున్న సీఎం జగన్‌కు ప్రజలంతా ఎల్లప్పుడూ అండగా ఉండాలని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ కోరారు. కింతాడ గ్రామంలో బుధవారం సాయంత్రం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని సర్పంచ్ బండారు ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయం వద్ద అభివృద్ధి, గ్రామస్తులకు అందిన సంక్షేమం వివరాలతో రూపొందించిన డిస్‌ప్లేను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ ఏటుకూరి రాజేష్, ఎంపీటీసీ పల్లా కన్నమ్మ, చీపురపల్లి అచ్చిబాబు, మండల యువజన విభాగం అధ్యక్షుడు వెంకటరావు, శ్రీకాంత్ శ్రీను ఆర్బీకే చైర్మన్ అక్కన్నపాత్రుడు పాల్గొన్నారు.

రావికమతం: సంక్షేమంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలిపిన జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో దొండపూడి గ్రామంలో బుధవారం పల్లె నిద్ర నిర్వహించారు. ముందుగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మళ్లీ జగనే ఎందుకు సీఎం కావాలో వివరించారు. ఎంపీపీ పైల రాజు, మండల అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, సర్పంచ్ మరువాడ రాజులమ్మ, నాయకులు గట్రెడ్డి రాజారావు, తాతబాబు పాల్గొన్నారు.


దొండపూడిలో అభివృద్ధిని వివరిస్తున్న విప్ ధర్మశ్రీ

దేవరాపల్లి: దేశానికే ఆదర్శంగా నిలిచిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ అన్నారు. మారేపల్లిలో సర్పంచ్ అవుగడ్డ కన్నతల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధి, చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన ఫ్లెక్సీని మండల అధ్యక్షుడు బూరె బాబురావు అధికారులు, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. స్థానిక ఎంపీటీసీ అవుగడ్డ రామదేవి, జేసీఎస్ కన్వీనర్ కేవీ రమణ, మండల యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, ఉప సర్పంచ్ రొంగలి కన్నంనాయుడు, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి.సంతోషి నళిని, మాజీ సర్పంచ్ కోటిపల్లినాయుడు, భరద్వాజ్, బొడ్డు నారాయణమూర్తి, అవుగడ్డ అనురాధ పాల్గొన్నారు.

చీడికాడ: ప్రతి నిరుపేద కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందని ఎంపీపీ కురచా జయమ్మ తెలిపారు. కోనాం సచివాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు అధ్యక్షతన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో కోనాం సర్పంచ్ సలుగు ఈశ్వరమ్మ పార్టీ జెండాను ఆవిష్కరించి, సమావేశం నిర్వహించారు. కోనాం, మంచాల పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమంపై వివరించారు. అనంతరం జెడ్పీటీసీ లాలం శారద జానకీరాం, పార్టీ సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాసరావు, మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య ప్రసంగించారు. ఉదయం శిరిజాం, వీబీ పేట పంచాయతీల్లో మండల స్థాయి, గ్రామ స్థాయి నేతలు నాలుగన్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో చేసిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కిముడు చిన్నమ్మలు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సలుగు భీమనాయుడు, పార్టీ నాయకులు లాలం జానకీరాం, సలుగు అప్పలనాయుడు, ఓడీ నాయుడు, కురచా నారాయణమూర్తి, కసిరెడ్డి రామకృష్ణ, పాటూరి రమణ, మట్టా బాబూరావు, కిముడు సన్యాసిదొర పాల్గొన్నారు.


కింతాడలో పార్టీ జెండా ఆవిష్కరణలో అనురాధ, జగన్‌మోహన్

బుచ్చెయ్యపేట: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. బుధవారం తైపురంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమలో పాల్గొన్న ఆయన టీడీపీ, వైఎస్సార్‌సీపీ పాలన పట్ల వ్యత్యాసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి జోగా కొండబాబు, వైస్ ఎంపీపీ దొండా నారాయణమూర్తి, సర్పంచ్ ముచ్చకర్ల శ్రీను, మండల సచివాలయ కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు, నాయకులు బోయిన నారాయణమూర్తి, డేగల అప్పారావు పాల్గొన్నారు.

మోసకారి బాబుకు ఒంటరిగా పోటీ చేసే సత్తా ఉందా?

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్


పప్పుశెట్టిపాలెంలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ: రాష్ట్రంలో వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో టీడీపీ అధినేత, మోసకారి చంద్రబాబునాయుడికి ఒంటరిగా పోటీ చేసే సత్తా లేకే ఇతర పార్టీలపై ఆధారపడి రాజకీయం చేస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆక్షేపించారు. పప్పుశెట్టిపాలెంలో బుధవారం నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ప్రతి ఇంటికి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో వెళ్లి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పాలన చూసి ఇతర పార్టీల గండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. జగన్ పేరు వింటేనే చంద్రబాబుకు జ్వరం వస్తుందన్నారు. బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబును ఇక ఎప్పటికీ ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. స్కాంలతో ప్రజల సొమ్ము లూటీ చేయడం వల్లే ఆయన అరెస్టు జరిగిందన్నారు. ఇటువంటి దగాకోరు చంద్రబాబు, ఆయనకు వంతపాడే ఇతర పార్టీల నేతలను నమ్మవద్దని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, పార్టీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యన్నారాయణ, వైస్ ఎంపీపీలు సుర్ల బాబ్జి, జక్కు నాగమణి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, స్థానిక సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి, మండల యూత్ అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ.35.67 కోట్లతో గన్నవరంలో అభివృద్ధి, సంక్షేమం

- గ్రామసభలో ఎంపీడీవో హనుమంతరావు

నాతవరం: మండలంలోని గన్నవరం సచివాలయం పరిధిలో రూ.35.67 కోట్ల నిధులతో సంక్షేమం, అభివృద్ధి పనులు చేసినట్లు ఎంపీడీవో హనుమంతరావు తెలిపారు. బుధవారం సర్పంచ్ బొడ్డు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎంపీడీవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. సచివాలయ పరిధిలో గ్రామస్తుల అభీష్టం మేరకే అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి, మండల అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి వరహాలబాబు, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శిరసుపల్లి నర్సింగరావు, ఉపసర్పంచ్‌లు అప్పలరాజు, నాగబాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నూకరాజు, జిల్లా కమిటీ సభ్యుడు శ్రీను పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో హనుమంతరావు

శివాలయాల్లో ఆకాశదీపార్చన


ఎం.కోడూరు శివాలయంలో ఆకాశ దీపార్చనలో పాల్గొన్న భక్తులు

మాడుగుల రూరల్: కార్తీక మాసోత్సవాల్లో భాగంగా శివాలయాలల్లో మంగళవారం రాత్రి నుంచి ఆకాశదీపార్చన ప్రారంభించారు. ఎం.కోడూరు శివాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చింతా వెంకటనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఆలయ ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి, ఆకాశ దీపాలు వెలిగించారు. కార్తీకమాసం నెల రోజుల పాటు సంధ్యా సమయంలో ఈ దీపార్చన నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు తెలిపారు. కె.జె.పురం జంక్షన్‌లోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆకాశ దీపార్చనను ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపేట రామకొండలరావు సారథ్యంలో ప్రారంభించారు. వీరవల్లి, జంపెన, పిట్టగెడ్డ, వీరనారాయణం, కె.జె.పురం శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

‘ఎస్సీ వర్గీకరణపై కమిటీ ఏర్పాటు సరికాదు’

మాడుగుల రూరల్: మండలంలోని జంపెన శివాలయం వద్ద బుధవారం పి.వి.రావు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పీవీ రావు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వేచలపు సహదేవుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన మాదిగ విశ్వరూప మహాసభలో ఏబీసీడీలుగా దళితుల విభజనకు కమిటీ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా దివగంత పీవీ రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యమం చేశారని, ఆ ఉద్యమ ఫలితంగానే వర్గీకరణ ప్రతిపాదనను సుప్రీంకోర్టులో కొట్టివేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణాలో ఓట్ల కోసం మాదిగల ఒత్తిడికి తలొగ్గి ప్రధాని మోదీ కమిటీ ఏర్పాటుకు అంగీకరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి రెల్లి తాతారావు, సభ్యులు మాట్లాడారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు


కొత్తకోట హైస్కూల్లో పుస్తక ప్రదర్శన


బుచ్చెయ్యపేటలో ర్యాలీలో పాల్గొన్న ఎంఈవో

రావికమతం: కొత్తకోట హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన పుస్తక ప్రదర్శన ఆకట్టుకుంది. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా హైస్కూల్ హెచ్ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 2,816 పుస్తకాలను, 15 విభాగాలుగా ప్రదర్శనకు ఉంచారు.

చోడవరం రూరల్: పాఠ్యపుస్తకాలతోపాటు సాహిత్యం, విజ్ఞానాన్ని అందించే పుస్తక పఠనం భవిష్యత్‌ను తీర్చిదిద్దే మంచి అలవాటని గవరవరం జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం జి.జె.సుందర్‌సింగ్ అన్నారు. బుధవారం పాఠశాలలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

రావికమతం: కొత్తకోట శాఖా గ్రంథాలయంలో బుధవారం క్విజ్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్రంథపాలకులు వరాహమణి, టీచర్లు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: చదువుతోనే విద్యార్థులు వారికి నచ్చిన రంగాల్లో అభివృద్ధి సాధించగలరని ఎంఈవో చంద్రశేఖర్ తెలిపారు. గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రం బుచ్చెయ్యపేటలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల పట్ల కూడా మక్కువ పెంచుకోవాలని సూచించారు. లైబ్రేరియన్ వై.కృష్ణారావు పాల్గొన్నారు.

కె.కోటపాడు: విద్యార్థులు తప్పనిసరిగా పుస్తక, పత్రికా పఠనాన్ని అలవర్చుకోవాలని చౌడువాడ శాఖా గ్రంథాలయాధికారి ఎం.పద్మావతి సూచించారు. చౌడువాడ శాఖా గ్రంథాలయం వద్ద బుధవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక, పత్రికా ప్రదర్శన నిర్వహించారు. హైస్కూల్ హెచ్ఎం ఈర్లి అప్పారావు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కె.జె.పురం శాఖా గ్రంథాలయంలో రెండవ రోజు బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయాధికారి వెలగాడ శృతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కాళ్ల అప్పలనాయుడు, నాయకులు ఆడారి కన్నారావు, మళ్ల కన్నబాబు, యల్లపు రాము, భీశెట్టి జగ్గప్పారావు, ఎస్ఎంసీ చైర్మన్లు మళ్ల కిశోర్, భూపతి శ్రీకాంత్, హైస్కూల్ ఉపాధ్యాయులు సూర్రెడ్డి జగన్మోహన్, శ్రీనివాస్‌తో పాటు పంచాయతీ సభ్యులు సూరిశెట్టి గోవిందరాజులు, ఆడారి వెంకట సూరిఅప్పారావు, ఆడారి శంకరరావు, సిబ్బంది అప్పలనర్సమ్మ పాల్గొన్నారు.


దేవరాపల్లి గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

దేవరాపల్లి: గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రం దేవరాపల్లి శాఖా గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. స్థానిక గ్రంథాలయ అధికారి ఒ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుతులను అందించారు. స్థానిక హైస్కూల్ హెచ్ఎం, ఇన్‌చార్జి ఎంఈవో బి.పడాల్‌దాస్, కాశీపురం సోషల్ టీచర్ కొటాన రాంబాబు, ఉపాధ్యాయులు ఎల్.సత్యన్నారాయణ, సందీప్, లావణ్య పాల్గొన్నారు.

రోలుగుంట: స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ వరలక్ష్మి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్థానిక కేజీబీవీ, జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందిస్తామని లైబ్రేరియన్ తెలిపారు.

నర్సీపట్నం: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుస్తక పఠనంతో జ్ఞానం పెంపొందుతుందన్నారు. అనంతరం సన్యాసిపాత్రుడు, సినీ నిర్మాత కర్రి రాంగోపాల్‌ను గ్రంథాలయ అధికారి దమయంతి సన్మానించారు. విశ్రాంత గ్రంథాలయ అధికారి త్రిమూర్తులరెడ్డి, పాఠకులు పాల్గొన్నారు.

మాడుగుల: పుస్తక పఠనం ద్వారా ఉజ్వల భవిత సాధ్యమని సర్పంచ్ ఎడ్ల కళావతి అన్నారు. శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి వై.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని, మాట్లాడారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవరచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనాదు శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పాలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు పాల్గొన్నారు.


పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న సన్యాసిపాత్రుడు


మాడుగుల గ్రంథాలయంలో..

బూడిని విమర్శిస్తే సహించేది లేదు

- గవిరెడ్డిపై వైఎస్సార్‌సీపీ నేతల ధ్వజం

చీడికాడ: టీడీపీ ప్రభుత్వంలో కోనాం జలాశయం అభివృద్ధికి ఒక్క రూపాయి వెచ్చించని ఆ పార్టీ నేత గవిరెడ్డి రామానాయుడుకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుని విమర్శించే అర్హత లేదని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, పార్టీ సీనియర్ నేత సుంకర శ్రీనివాసరావులు ఎద్దేవా చేశారు. రామానాయుడు భూ కబ్జాలపై కోనాం జలాశయం వద్ద బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దివంగత సీఎం వైఎస్సార్ హయాంలో రూ.11 కోట్లతో జలాశయం ఆధునికీకరణ జరిగిందన్నారు. టీడీపీ పాలనలో నీరు-చెట్టు పేరిట దోచుకున్నారు తప్ప, చేసిందేమీ లేదని ఆరోపించారు. లేని భూములపై దొంగ పాసుపుస్తకాలతో బ్యాంకుల్లో రూ.కోట్ల రుణం తీసుకున్నది, దానిపై జరిగిన విచారణ నిజం కాదా? అని ప్రశ్నించారు. విశాఖ డెయిరీ చైర్మన్ ఆనంద్‌కుమార్ సహకారంతో రూ.4 కోట్ల నిధులు కేటాయించి, కాలువ నిర్మాణ పనులు చెపట్టింది డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడేనని, అలాంటి వ్యక్తిపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, వైస్ ఎంపీపీ కిముడు చిన్నమ్మలు, సర్పంచ్ సలుగు ఈశ్వరమ్మ, అప్పలనాయుడు, సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, నేతలు లాలం జానకీరాం, మట్టా అప్పారావు పాల్గొన్నారు